
టక్ టక్ టక్
...The Black Magic
విజయార్కె

కౌంట్‌డౌన్ మొదలైంది
టక్ టక్ టక్.. ఓ హారర్ కథ 07

డ్రాక్యులా @ రక్తపిశాచి 14

మూడువందల సంవత్సరాల మమ్మీ కళ్లు తెరిచింది! 17

దెయ్యం అతడిని ఎత్తిపడేసింది 18

మహిళపై దెయ్యం అత్యాచారయత్నం?
భయపెడుతున్న ఘటన! 19

బొమ్మలా కనిపించే శవం 22

వైట్ హౌసా ? దెయ్యాల కొంపా? 24

వించెస్టర్ మిస్టరీ హౌస్ మిస్టరీ 27

'పారానార్మల్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ 33

భయంకరమైన దెయ్యాల పండుగ 42

# కౌంట్ డౌన్ మొదలైంది.

ఒక్క క్షణం ఆగి చెవులు రిక్కించి విన్నాడు. వెనక ఎవరో నడుస్తున్న శబ్దం.

విజయార్కె హారర్ కథ "టక్ టక్"

(ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక 08-08-1997 సంచికలో ప్రచురించబడిన కథ)

పన్నెండు కావడానికి యింకా పది నిమిషాల వ్యవధి వుంది. రైలు పెద్ద కుదుపుతో ఆగేసరికి దివాకరం ఉలిక్కిపడి కళ్ళు తెరిచాడు. బయటంతా చీకటి, అంతా అడవి ప్రాంతం. దూరంగా ఎక్కడో మిణుకు మిణుకుమంటూ గుడ్డి వెలుతురులో తండాలోని మనుషులే చెయిన్ లాగి రైలు ఆపినట్టున్నారు.ఇది అక్కడ మామూలే, ఉదయమే మెయిల్ లో పక్క వూరికెళ్ళి కాయకూరలు, కట్టెలు అమ్ముకొని రాత్రి బండికి వస్తారు. ఇక్కడ స్టేషన్ లేకపోవడంవల్ల చెయిన్ లాగుతారు. మరో ఐదుకిలోమీటర్లు వెళ్తే వల్లకాడు స్టేషనొస్తుంది .

"వల్లకాడు" పేరు గమ్మత్తుగా వుంది కదూ? నిద్రరాని ప్రయాణికుడు పక్కన నిద్రపోతున్న మరో ప్రయాణికుడిని లేపి మరీ అడిగాడు. అతను కళ్ళు నులుముకొని నిద్ర చెడగొట్టిన అతని వైపు సీరియస్ గా చూసి, మళ్ళీ ముసుగుతన్ని పడుకున్నాడు, వాళ్ళిద్దరినీ చూస్తుంటే నవ్వొచ్చింది దివాకరానికి.

'మీరు వల్లకాడు వరకు వెళ్తున్నారా'? అడిగాడా ప్రయాణికుడు దివాకరాన్ని.

'అవును...మీకెలా తెలుసు? దివాకర్ అడిగాడు."పన్నెండు గంటలకు వల్లకాడు' లో రైలు ఆగుతుంది. మామూలుగా అయితే అందరూ నిద్రపోతారీ సమయంలో. అక్కడ దిగే వాళ్లే స్టేషన్ దాటుతుందేమోనన్న భయంతో మెళుకువుగా వుంటారు. తన ఎనాలిసిస్ కరెక్టేనా? అన్నట్టు చూశాడు అతడు దివాకరన్ వైపు.

అవునన్నట్టు తలూపి చెప్పాడు దివాకరం."అక్కడ మాకు పొలాలున్నాయి. పదిహేనేళ్ళుగా

**నాకు తెలిసి నేను చచ్చిపోయా..**

**మనిషి కాదు రక్త 'పిశాచి' ..వాంపైర్**

**అతని పేరు డార్క్‌నెస్ వ్లాడ్.. వయసు 25ఏళ్ల కుర్రాడు. ఇతనిది బ్రిటన్. సినిమాలు చూసి చూసి అడిక్ట్ అయిన ఇతను నిజంగానే హాలీవుడ్ హర్రర్ మూవీ 'డ్రాకులా'లాగా నిజ జీవితంలో మారిపోయాడు. ఈ వింత అలవాటు ఐదేళ్ల వయసునుంచే ఉందట.అతనిలా అంటున్నాడు ".అనుకోకుండా ఒకరోజు పెంపుడు కుక్కతో ఎవ్వరూలేని నిర్మానుష్య ప్రాంతానికి వెళ్లిపోయా.. అక్కడ కొన్ని ఆత్మలను చూసి బిత్తరపోయా.. వెంటనే ఇంటికి పరుగులు తీశా అంతే.. అప్పట్నుంచి నేను కూడా ఆత్మలా ఎందుకు మారకూడదు.. నాలోనూ ఓ ప్రేతాత్మ ఉంది.. అందుకే చనిపోయిన ఆత్మల్లాగా నేను కూడా వింతగా ప్రవర్తిస్తూ.. సినిమాల్లో ఆత్మలు ఏవిధంగా అయితే మేకప్ వేసుకుని ఉంటాయో అచ్చుగుద్దినట్లు అలాగే జీవిస్తున్నాను"**
**అలాగే షాపింగ్‌లు,షికార్లు చేస్తానని చెప్పకనే చెప్పాడు. నాకు తెలిసి నేను చచ్చిపోయా.. అందుకే నాకు నేనుగా శవపేటికను తయారు చేసుకుని అందులోనే నివాసముంటున్నా అని చెప్పుకొచ్చాడు.**

**రోజు రక్తం తాగడం.. శవపేటికలో పడుకోవడం  ఇతగాడి దినచర్య.. అయితే నా జీవితంలో డ్రాకులా, ట్విలైట్ లాంటి భయంకర చిత్రాలు నన్ను ప్రభావితం చేశాయి.. ఇదంతా నా లైఫ్ సీక్రెట్ బయటి ప్రపంచానికి మాత్రం నేను రక్తం తాగుతాను.. ఇందులో పడుకుంటాను అన్న విషయం ఎవరికీ పెద్దగా తెలియదు.. ఇది నాకు ఓ వింత జీవితం.. ఇలానే జీవిస్తా.. బ్రతికినంత కాలం ఈ శవపేటికే నాకు దిక్కు.. ఆఖరికి చనిపోయిన తరువాత ఎలాగో ఇందులో పూడ్చేస్తారు.. కదా అని చెప్పుకొచ్చాడు..**

## మహిళపై దెయ్యం అత్యాచారయత్నం?.. భయపెడుతున్న ఘటన!

ఈ వార్త  ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.భయాన్ని కూడా కలిగిస్తుంది.ఇలాంటి వార్తలు నమ్మశక్యంగా ఉండకపోవచ్చు.లాజిక్కు అందకపోవచ్చు.ఈ వార్త ఇలాంటి కోవలోకే వస్తుంది.
మహిళపై దెయ్యం అత్యాచారయత్నం?.. భయపెడుతున్న ఘటన!
ఈస్ట్‌యార్క్‌షైర్: దెయ్యాలు లేవని, దెయ్యం అనే మాట మూఢనమ్మకమని వాదించేవారికి యుకేలోని ఈస్ట్ యార్క్‌షైర్‌లో జరిగిన ఘటన సవాల్ విసురుతోంది. టీవీలో ప్రసారమవుతున్న 'మోస్ట్ హాన్‌టెడ్(వెంటాడే

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Tak+Tak+Tak**

* * *